

'అన్నం పెట్టే రైతన్నను రుణ విముక్తుణ్ని చేయడమే నా ముందున్న లక్ష్యం'

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 16+12+2 వెల: ₹ 5.50

సంపుటి: 17 సంచిక: 48

శుక్రవారం 10-5-2024

SIMULTANEOUSLY PRINTED AT ONGOLE | VIJAYAWADA | CHENNAI | DELHI | BANGALORE | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL



సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 16+12+2 వెల: ₹ 5.50

సంపుటి: 17
సంచిక: 48

శుక్రవారం 10-5-2024

SIMULTANEOUSLY PRINTED AT ONGOLE | VIJAYAWADA | CHENNAI | DELHI | BANGALORE | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL



'గ్రామాల్లో సంపద పెరగాలి.
పెరిగిన సంపద గ్రామీణ ప్రజలకే చెందాలి'

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 16+12+2 వెల: ₹ 5.50

సంపుటి: 17
సంచిక: 48

శుక్రవారం 10-5-2024

SIMULTANEOUSLY PRINTED AT ONGOLE | VIJAYAWADA | CHENNAI | DELHI | BANGALORE | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL

సోనోవిజన్‌లో కొనుగోలుదారుల సందడి

అన్ని పెద్ద కంపెనీల నుండి ఎ.సి, రిఫ్రిజిరేటర్స్, ఎల్.ఇ.డి, వాషింగ్ మెషిన్స్ ఈ సంవత్సరంలో ఎప్పుడూ లేనంత ఎక్కువ డిస్కౌంట్‌తో లభిస్తున్నాయి. 10% వరకు లభించే క్యాష్‌బ్యాక్ పట్ల కొనుగోలుదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ రోజు అక్షయతృతీయ సందర్భంగా 10గ్రా॥ సిల్వర్ కాయిన్ అదనపు ఆకర్షణగా ఉంది.

నిర్యాణం

స్ఫూర్తి ప్రదాతలు

అమ్మమ్మ - తాతయ్య
తనుబుద్ధు పెద బసివిరెడ్డి
వెంకట సుబ్బమ్మ

తల్లిదండ్రులు
దేవగిరి వెంకట సుబ్బారెడ్డి
కోటమ్మ

మేనత్త
శ్యామల రత్తమ్మ

నాయనమ్మ- తాతయ్య
దేవగిరి వెంకటరత్నం
మహాలక్ష్మీ

అత్తమామలు
మోదుగుల రామిరెడ్డి
కోటమ్మ

స్ఫూర్తి సాగరం



కీ॥శే॥ మోదుగుల ఆదిలక్ష్మి గారు

జననం : 18-10-1942 మరణం : 09-05-2024

వికసిత వదనంతో ఆహ్వానించటం... మధురమైన మాటలతో పలకరించటం
ఆత్మీయ ఆతిధ్యంతో ఆదరించటం... మీకు పెట్టిన ఆభరణాలూ ఆదరణీయాలు !

మీ ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ...

భర్త : మోదుగుల పాపిరెడ్డి న్యాయవాది

స్ఫూర్తిధారులు

పెద్ద తమ్ముడు
దేవగిరి రామలింగారెడ్డి
ఇందిరాదేవి

చిన్న తమ్ముడు
దేవగిరి రఘురామిరెడ్డి
లీలారెడ్డి

కుమారుడు - కోడలు
మోదుగుల వాసుదేవరెడ్డి - ఉదయ కుమారి

కుమారుడు - కోడలు
మోదుగుల వేణుగోపాలరెడ్డి - మాధవీకృష్ణ


కూతురు - అల్లుడు
ఆళ్ళ దాక్షాయణి - అయోధ్య రామిరెడ్డి MP

మనవడు, మనవరాలు
అఖిలాండేశ్వరి - యజ్ఞేష్ రెడ్డి
మోదుగుల కార్తీక్ రెడ్డి

మనవళ్ళు
మోదుగుల సాకేత్ రామిరెడ్డి
మోదుగుల ప్రణవ్ సుబ్బారెడ్డి

మనవళ్ళు, మనవరాళ్ళు
ఆళ్ళ శరణ్ - శ్రావ్య
ఆళ్ళ ఇషాన్

అంతిమయాత్ర : ది. 10-05-2024 శుక్రవారం ఉదయం10గం॥లకు
గుంటూరు, రెడ్డిపాలెంలోని వైకుంఠధామంలో నిర్వహించబడును


'సంక్షేమ పథకాల అమలే సర్కారు పని తీరుకు కొలమానం'

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 16+12+2 వెల: ₹ 5.50

సంపుటి: 17
సంచిక: 48

శుక్రవారం 10-5-2024

SIMULTANEOUSLY PRINTED AT ONGOLE | VIJAYAWADA | CHENNAI | DELHI | BANGALORE | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL



బెంగళూరు జోరు

వరుసగా నాలుగో విజయం.. మెరిసిన కోహ్లి.. పంజాబ్ కింగ్స్ అవుట్ - 11లో



మార్కెట్‌కు ఎన్నికల కలవరం

సెన్సెక్స్ 1,062 పాయింట్లు క్రాష్.. రూ.7.34 లక్షల కోట్ల నష్టం - 11లో



అది ప్రాథమిక హక్కు కాదు

ఎన్నికల్లో ప్రచారం చేయడం ప్రాథమిక హక్కు కాదని.. కేజ్రీవాల్‌కు మధ్యంతర బెయిల్ ఇవ్వొద్దని సుప్రీంకోర్టును ఈడీ కోరింది.

వివరాలు 6లో ▸



బీజేపీ నేతలే సంతకాలు పెట్టించారు

టీఎంసీ నేతలు వేధింపులకు పాల్పడలేదని.. బీజేపీ నేతలే తెల్లకాగితాలపై సంతకాలు పెట్టించారని సందేశ్‌ఖాలీ మహిళలు చెప్పారు.

వివరాలు 6లో ▸



బాణసంచా ఫ్యాక్టరీలో పేలుడు

తమిళనాడు రాష్ట్రం శివకాశీలోని బాణసంచా ఫ్యాక్టరీలో భారీ పేలుడు సంభవించి 9 మంది మరణించగా.. 10 మంది గాయపడ్డారు.

వివరాలు 6లో ▸



భారత్ ఎన్నికల్లో అమెరికా జోక్యం

భారత అంతర్గత విషయాలు, సార్వత్రిక ఎన్నికల్లో అమెరికా దురుద్దేశంతో కలుగజేసుకుంటోందని రష్యా ఆరోపణలు చేసింది.

వివరాలు 6లో ▸



మధ్యాహ్నం 1.50 గంటలకు అనంతపురం జిల్లా కళ్యాణదుర్గంలో సీఎం వైఎస్ జగన్ ఎన్నికల ప్రచార సభకు ఎండను సైతం లెక్క చేయకుండా హాజరైన అశేష జనసందోహంలో ఓ భాగం

అది పెత్తందార్ల కూటమి

కర్నూలు, కళ్యాణదుర్గం, రాజంపేట ఎన్నికల సభల్లో సీఎం జగన్ ధ్వజం

- దుష్ట చతుష్టయానికి ఏం కావాలో మోదీ, అమిత్‌షా అదే మాట్లాడుతున్నారు
- పదేళ్ల క్రితం హామీ ఇచ్చిన ప్రత్యేక హోదాపై ప్రకటన చేస్తారని అందరూ ఆశించారు
- ప్రజలకు తీవ్ర నిరాశ మిగిల్చి.. మనపై నాలుగు రాళ్లేసి వెళ్లారు
- చంద్రబాబు అంత అవినీతిపరుడు దేశ చరిత్రలోనే లేడన్న నోటితోనే పొగడ్తలా?
- మీ రాకతో రైతులు, అక్కచెల్లెమ్మలు, అవ్వాతాతలకు, పిల్లలు, సామాజిక వర్గాలకు ఏమైనా ఒరిగిందా?.. పెత్తందారీ భావజాలంతో ఓట్లు అడుగుతున్నారు..
- రూపం మార్చుకున్న అంటరానితనంపై యుద్ధం ఇంకా మిగిలే ఉంది..
- ఇదే ముగ్గురి ఫొటోలతో 2014లో మేనిఫెస్టో.. హామీలిచ్చి విస్మరించడమే ఆనవాయితీ
- మీరు ఇక్కడ నొక్కే బటన్ సౌండ్ ఢిల్లీ దాకా వినిపించాలి.. ఆరునూరైనా ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్లు కొనసాగి తీరాల్సిందే
- వాటిని మత ప్రాతిపదికన ఇవ్వలేదు.. వెనకబాటుతనం ఆధారంగానే ఇచ్చారు
- ఎన్ఆర్‌సీ, సీఏఏతో పాటు మైనార్టీల ఇజ్జత్, ఇమాన్‌కు అండగా నిలబడతా
- 7 అసెంబ్లీ సీట్లు మైనార్టీలకు ఇచ్చి పొలిటికల్ రిజర్వేషన్లు సైతం కల్పించిన ఏకైక పార్టీ మీ బిడ్డదే
- మైనార్టీలకు మంచి చేసిన చరిత్ర బాబుకు ఉందా? ఎన్ని జన్మలకైనా వస్తుందా?

7 లో

ముఖ్యమంత్రి అనే వ్యక్తి ఆప్యాయత చూపిస్తేనే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల్లో ఆత్మస్థైర్యం పెరుగుతుంది. గుండెల్లో పెట్టుకుని ప్రేమ చూపిస్తే గ్రామాలు, రాష్ట్రంలో వారికిచ్చే గౌరవం పెరుగుతుంది. వారి ఆత్మగౌరవం ఇనుమడిస్తుంది.

ముస్లిం రిజర్వేషన్లు రద్దు చేస్తామని చెబుతున్న బీజేపీతో చంద్రబాబు కొనసాగుతున్నారు. ఆరు నూరైనా ముస్లిం మైనార్టీలకు 4 శాతం రిజర్వేషన్లు కొనసాగాల్సిందే. ప్రధాని మోదీ సమక్షంలో ఇలా మాట్లాడే ధైర్యం చంద్రబాబుకు ఉందా? ఒక్క రిజర్వేషన్లే కాదు.. ఎన్ఆర్‌సీ, సీఏఏతో పాటు ఏ అంశంమైనా సరే ముస్లిం మైనార్టీల మనోభావాలకు, ఇజ్జత్, ఇమాన్‌కు అండగా నిలబడతాం. 175 అసెంబ్లీ సీట్లకుగానూ 4 శాతం అంటే ఏడు అసెంబ్లీ సీట్లు ముస్లింలకు ఇచ్చి పొలిటికల్ రిజర్వేషన్లు కూడా కల్పించిన ఏకైక పార్టీ మీ బిడ్డది మాత్రమే. మైనార్టీలకు ఏనాడైనా మంచి చేసిన చరిత్ర చంద్రబాబుకు ఉందా? ఎన్ని జన్మలకైనా వస్తుందా? చంద్రబాబుది ఊసరవెల్లి రాజకీయం. ఆయన బాగా ముదిరిపోయిన తొండ.

- ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

చంద్రబాబు కుట్రలకు హైకోర్టు బ్రేక్

అక్కచెల్లెమ్మల ఖాతాల్లోకి డబ్బులు పడకుండా బాబు కుట్ర

రైతుల ఇన్‌పుట్ సబ్సిడీ, విద్యార్థుల విద్యాదీవెనకూ మోకాలడ్డు

ఎన్నికల కమిషన్‌పై ఒత్తిడి తెచ్చి.. నిధులను నిలిపేసిన బాబు

రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టును ఆశ్రయించటంతో ఊరట

10వ తేదీన నిధుల పంపిణీకి వెసులుబాటు ఇచ్చిన న్యాయస్థానం

- నిధులు పంపిణీ చేయొద్దన్న ఈసీ ఉత్తర్వులు 10 వరకూ నిలుపుదల
- 11 నుంచి 13 వరకు మాత్రం నిధులు పంపిణీ చేయొద్దని స్పష్టీకరణ
- నిధుల పంపిణీ అంశాన్ని ప్రచారం చేయడానికి వీల్లేదని కూడా ఆదేశం
- ఆర్భాటాలు, సంబరాలు, రాజకీయ నాయకుల ప్రమేయం ఉండకూడదు
- న్యాయమూర్తి జస్టిస్ బొప్పూడి కృష్ణమోహన్ మధ్యంతర ఉత్తర్వులు
- పూర్తి వివరాలతో కౌంటర్లు దాఖలు చేయాలని ప్రభుత్వానికి, ఈసీకి ఆదేశం
- తదుపరి విచారణ జూన్ 27కి వాయిదా



సాక్షి, అమరావతి: సంక్షేమ పథకాల కింద రైతులు, మహిళలు, విద్యార్థులకు దక్కాల్సిన నిధులను అడ్డుకుంటూ తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు పన్నిన కుట్రలను హైకోర్టు పటాపంచలు చేసింది. కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్‌డీఏతో పొత్తు పెట్టుకుని... కేంద్ర ఎన్నికల సంఘం ద్వారా నిధుల పంపిణీని అడ్డుకునేందుకు చంద్రబాబు ముఠా కొద్దిరోజులుగా ప్రయత్నిస్తోంది. అవన్నీ ఐదేళ్లుగా కొనసాగుతున్న పథకాలని, లబ్ధిదారులు కూడా పాతవారేనని అలాంటప్పుడు దానికి ఎన్నికల కోడ్ అడ్డంకి కాదని ఎన్నికల కమిషన్‌కు వైఎస్సార్‌సీపీ, రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని వినతులు పంపినా... చంద్రబాబు ఒత్తిడితో ఈసీ వాటిని పట్టించుకోలేదు. దీంతో రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టును ఆశ్రయించింది. హైకోర్టు జోక్యంతో బాబు కుట్రలు భగ్నమయ్యాయి. ఇన్‌పుట్ సబ్సిడీ, విద్యాదీవెనతో పాటు మహిళలకు ఆసరా, చేయూత, ఈబీసీ నేస్తం కింద రూ.14,165 కోట్ల నిధులను లబ్ధిదారులకు పంపిణీ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి అనుమతిని నిరాకరిస్తూ ఎన్నికల సంఘం ఇచ్చిన ఉత్తర్వులను హైకోర్టు ఈ నెల 10వ తేదీ వరకు తాత్కాలికంగా నిలుపుదల (అబయన్స్) చేసింది. అయితే 11వ తేదీ నుంచి 13వ తేదీ వరకు మాత్రం సంక్షేమ పథకాల నిధులను పంపిణీ చేయడం గానీ, బదలాయించడం గానీ చేయరాదని ప్రభుత్వాన్ని ఆదేశించింది. దీంతో 10వ తేదీన

మిగతా 10వ పేజీలో ▶

నిషా ఎక్కించు.. మీట నొక్కించు

మద్యం మత్తుతో ఓటర్ల చిత్తుకు చంద్రబాబు కుట్ర

పొరుగు రాష్ట్రాల నుంచి భారీగా అక్రమ మద్యం

8 లో

ప్రపంచం మెచ్చిన ఏపీ విద్య

విద్యా వ్యవస్థలో అభివృద్ధిని చూసి ఆశ్చర్యపోయాం

- ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు గొప్ప ఫలితాలు సాధిస్తారు.. ప్రపంచ అవసరాలకు తగ్గట్టుగా ఏపీ విద్యార్థులు
- ప్రభుత్వ పాఠశాలల్లో టెక్నాలజీ వినియోగం ఆకట్టుకుంది
- ప్రపంచ సమకాలీన సవాళ్లను అధిగమించేలా ఏపీ విద్య
- సీఎం వైఎస్ జగన్ పేద పిల్లల భవిష్యత్‌కు గొప్ప బాటలు వేశారు
- అంతర్జాతీయ మేధావులు, వివిధ సంస్థల ప్రతినిధుల ప్రశంసలు

2 లో



బీసీ నేత ఆర్.కృష్ణయ్యపై దాడి

రాయి విసిరిన గుర్తు తెలియని దుండగుడు

- వీపు భాగంలో తీవ్ర గాయం
- ఏర్పేడు బహిరంగ సభలో మాట్లాడుతుండగా ఘటన
- నన్ను చంపాలని చూశారు.. ఇది చంద్రబాబు కుట్రే
- మండిపడ్డ కృష్ణయ్య



తిరుపతి జిల్లా ఏర్పేడులో దుండగుడు రాయి విసరడంతో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య వీపుకైన గాయం

ఏర్పేడు/రేణిగుంట (తిరుపతి జిల్లా): బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, వైఎస్సార్‌సీపీ రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్యపై గుర్తు తెలియని వ్యక్తులు రాయితో దాడి చేశారు. ఈ ఘటనలో ఆయన వీపు భాగంలో తీవ్రగాయమైంది. తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి నియోజకవర్గం ఏర్పేడులో గురువారం వైఎస్సార్‌సీపీ అభ్యర్థి బియ్యపు మధుసూదన్ రెడ్డికి మద్దతుగా కృష్ణయ్య ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ క్రమంలో గుర్తు తెలియని దుండగుడు ఆయనపై రాయితో దాడి చేశాడు. రాయి వేగంగా దూసుకొచ్చి ఆయన వీపునకు బలంగా తగిలింది. వెంటనే వాహనంపై ఉన్న మిగిలిన వారు తేరుకుని ఆయన చొక్కాను పైకి లేపి వీపుపైన గాయాన్ని గుర్తించారు. తలను

మిగతా 5వ పేజీలో ▶

ఇదండీ జగత్



క్యాంపస్ సెలక్షన్స్‌లో టాప్

అద్భుత ఫలితాలిస్తున్న రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ నైపుణ్య సంస్కరణలు

- చదువు పూర్తయిన వెంటనే ఉద్యోగాలు సాధిస్తున్న ఏపీ యువత
- ఇంటర్న్‌షిప్, ఫ్యూచర్ స్కిల్స్ రెడీస్‌లోనూ అగ్రగామిగా రాష్ట్రం
- గతేడాది సంప్రదాయ డిగ్రీలో 60 వేల మందికి క్యాంపస్ కొలువులు
- సాంకేతిక విద్యలో ఏకంగా 1.20 లక్షల మందికి పైగా ఉద్యోగాలు
- ఈ ఏడాది 11 వేలకు పైగా డిప్లొమా విద్యార్థులకు జాబ్‌లు
- మైక్రోసాఫ్ట్ వంటి అంతర్జాతీయ సంస్థల ద్వారా శిక్షణ
- ఎడెక్స్‌తో కలిసి 2 వేల అంతర్జాతీయ వర్సిటీ కోర్సులు..
- ఏపీసీటీఈ ద్వారా ఏఐ, పైథాన్, క్లౌడ్ వంటి అంశాల్లో శిక్షణ

2 లో



రామోజీరావు రూ.2 వేల కోట్లు అడిగారు



- ఆ డబ్బులిస్తే 'ఈనాడు'లో వైఎస్ జగన్‌కు అనుకూలంగా రాస్తానన్నారు
- ప్రమాణం చేసి కాదని చెప్పగలరా?
- రామోజీరావుకు టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి సవాల్
- సినిమా టికెట్ కోసం రూ.2 దొంగిలించిన దొంగ బాబు

8 లో

కాపులు, ముస్లింలకు రిజర్వేషన్లు అక్కర్లేదు

ఓ ఇంగ్లిష్ టీవీ చానల్ ఇంటర్వ్యూలో పవన్ సంచలన వ్యాఖ్యలు



- ఆ రిజర్వేషన్లు ఇవ్వడం సాధ్యమే కాదంటూ వ్యాఖ్య
- వాటి అమలుకన్నా ఉపాధికి ఉపయోగపడే నైపుణ్యాల్లో యువతకు శిక్షణే మేలని వెల్లడి
- ముస్లిం రిజర్వేషన్లపై బీజేపీ పెద్దల ప్రకటనకు జనసేన అధినేత మద్దతు
- వారి ప్రకటనలపై తనకెలాంటి నిరాశ, ఆందోళన లేదన్న పవన్‌కళ్యాణ్

సాక్షి, అమరావతి/వన్‌టౌన్ (విజయవాడ పశ్చిమ): రాష్ట్రంలో చాలాకాలంగా డిమాండ్ చేస్తున్న కాపు రిజర్వేషన్లతో పాటు ముస్లిం రిజర్వేషన్లు అసలు అవసరమేలేదంటూ జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. అసలు ఆ రిజర్వేషన్లనే ఆయన వ్యతిరేకిస్తూ పరోక్షంగా పలు వ్యాఖ్యలు చేశారు. ఓ ఇంగ్లిష్ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ.. ముస్లిం రిజర్వేషన్ల అంశంలో ఇటీవల బీజేపీ జాతీయ నేతలు చేస్తున్న ప్రకటనలకు జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ పూర్తి మద్దతు ప్రకటించడంతో పాటు


మిగతా 8వ పేజీలో ▶

సాక్షి
బాపట్ల
శుక్రవారం । 10 । మే । 2024



బండ్లమ్మ సేవలో మనో కుటుంబం

పిట్టలవానిపాలెం: చందోలులోని బండ్లమ్మ వారిని గురువారం సినీ గాయకుడు మనో కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. శ్యామలా దండకాన్ని ఆలపించారు.



సాగర్ నీటిమట్టం

విజయపురిసౌత్: నాగార్జునసాగర్ జలాశయ నీటిమట్టం గురువారం 504.80 అడుగుల వద్ద ఉంది. ఎస్ఎల్‌బీసీకి 400 క్యూసెక్కులు విడుదలవుతోంది.

నిమ్మకాయల ధరలు



తెనాలి: గుంటూరు జిల్లా తెనాలి మార్కెట్‌యార్డులో గురువారం క్వింటా నిమ్మకాయలు కనిష్ట ధర రూ.3000, గరిష్ట ధర రూ.5500, మోడల్ ధర రూ.4000 వరకు పలికింది.

న్యూస్‌రీల్

నేడు మంగళగిరికి సీఎం వైఎస్ జగన్

- పాత బస్టాండ్ సెంటర్‌లో భారీ బహిరంగ సభ
- నిడమర్రు రైల్వేగేటు వద్ద హెలిప్యాడ్ ఏర్పాటు
- సభ విజయవంతం చేయాలని ఎమ్మెల్యే ఆర్కే, ఎమ్మెల్సీ హనుమంతరావు, వైఎస్సార్ సీపీ అభ్యర్థి లావణ్య పిలుపు



హెలిప్యాడ్ స్థలంలో డాగ్ స్క్వాడ్‌తో తనిఖీలు నిర్వహిస్తున్న అధికారులు

మంగళగిరి: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం మంగళగిరిలో జరగనున్న భారీ బహిరంగ సభలో పాల్గొననున్నారు. పాతబస్టాండ్ సెంటర్‌లో నిర్వహించనున్న బహిరంగసభలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే ఆర్కే, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, వైఎస్సార్ సీపీ అభ్యర్థి మురుగుడు లావణ్యలు గురువారం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పట్టణంలో ఆటోనగర్‌లోని ఎమ్మెల్యే ఆర్కే కార్యాలయంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుంచి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు. శుక్రవారం ఉదయం 9 గంటలకు పాతబస్టాండ్ సెంటర్‌లో బహిరంగ సభ ప్రారంభమవుతుందని తెలిపారు.

హెలిప్యాడ్ స్థల పరిశీలన..
సీఎం వైఎస్ జగన్ పర్యటన నేపథ్యంలో నిడమర్రు రైల్వేగేటు పాత డంపింగ్ యార్డు వద్ద ఏర్పాటు చేసిన స్థలంలో హెలిప్యాడ్‌ను ఉన్నతాధికారులు పరిశీలించారు. అధికారులు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు డాగ్‌స్క్వాడ్‌తో తనిఖీలు నిర్వహించి పలు సూచనలు చేశారు.

అనూషకు ఐఎఫ్‌ఎస్‌లో ర్యాంకు



చెరుకుపల్లి: ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్ (ఐఎఫ్ఎస్)లో నడింపల్లికి చెందిన యువతి సత్తా చాటింది. ఆల్ ఇండియా 73 ర్యాంకు సాధించింది. మండలంలోని నడింపల్లి గ్రామానికి చెందిన వెన్నం రామ్మోహనరావు(లేటు) ఇందిరాదేవి పెద్ద కుమార్తె అనూష చిన్ననాటి నుంచే కలెక్టర్ కావాలనే పట్టుదలతో చదివింది. పదో తరగతిలో ఉండగా తండ్రి పొలంలో పనిచేస్తూ విద్యుత్ తీగలు తెగిపడడంతో మృతి చెందాడు. అప్పటి నుంచి తల్లి సంరక్షణలోనే చదువుకుంటోంది. గుంటూరులో చదివి ఇంటర్ ఎంపీసీలో 930 మార్కులు సాధించింది. అనంతరం బాపట్ల ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ 80శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించింది. కలెక్టర్ కావాలన్న కలను సాకారం చేసుకునేందుకు 2015లో సివిల్స్‌కు సిద్ధమైంది. ఆర్థిక ఇబ్బందులతో రెండేళ్ల పాటు ఇంటి వద్దే వర్క్ ఫర్ హోం ఉద్యోగం చేసింది. ఢిల్లీ, హైదరాబాద్‌లో కోచింగ్ తీసుకుంది. సివిల్స్ పరీక్షల్లో 73 ర్యాంకు సాధించి ఐఎఫ్ఎస్ దక్కించుకుంది. అనూషకు సోదరి సౌమ్య ఉన్నారు.

చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు

పల్నాడు జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్

నరసరావుపేట: చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తీవ్రంగా ఉంటాయని జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్ హెచ్చరించారు. జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో బుధవారం సాయంత్రం నరసరావుపేట రూరల్, రొంపిచర్ల పోలీస్‌స్టేషన్ల పోలీస్ అధికారులు తమ పరిధిలోని సమస్యాత్మక గ్రామాలు, గొడవలు జరగడానికి ఆస్కారం ఉన్న గ్రామాల్లోని ఇరువర్గాల వ్యక్తులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఎస్పీ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో పోలింగ్ రోజున ప్రతి ఒక్కరూ ఓటు హక్కును స్వేచ్ఛాయుత వాతావరణంలో వినియోగించుకోవాలని, ఇతరులు కూడా ఓటు వేయడానికి అనువైన వాతావరణాన్ని కల్పించాలని సూచించారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడరాదని, చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై కఠినచర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పటికే ఆయా గ్రామాల్లో సమస్యలు సృష్టిస్తారని అనుమానం కలిగిన వ్యక్తులను బైండోవర్ చేశామని, ఎవరైనా గొడవలు, అల్లర్లలో పాల్గొంటే వారిని నేరుగా జైలుకు పంపుతామని, జరిమానా కూడా విధిస్తామని హెచ్చరించారు. . కేసులు నమోదు చేయడం వల్ల భవిష్యత్తుతోపాటు పిల్లల భవిష్యత్తు కూడా పాడవుతుందని ఎస్పీ సూచించారు.

అద్దంకిలో తుఫ్యాన్



రెడ్డి రాజుల మొదటి రాజధానిగా చారిత్రక నేపథ్యం ఉన్న అద్దంకిలో రసవత్తర పోరు నెలకొంది. ఏరు దాటాకా తెప్ప తగలేసిన చందంగా వ్యవహరించిన గొట్టిపాటి రవికుమార్ పెత్తందార్ల పార్టీ టీడీపీ తరఫున, పేదల పక్షాన నిలిచే వైఎస్సార్ సీపీ తరఫున పానెం చిన హనిమిరెడ్డి పోటీ పడుతున్నారు. భూ దందాలు, అక్రమ క్వారీయింగ్, మైనింగ్‌తో రవికుమార్ చెడ్డపేరును మూటకట్టుకుంటే, హనిమిరెడ్డి సామాజిక సేవా కార్యక్రమాలలో ప్రజల్లో మంచి పేరు తెచ్చుకున్నారు. పైగా సీఎం వైఎస్. జగన్‌మోహన్ ఐదేళ్ల సుపరిపాలన, సంక్షేమ పథకాలు ఆయనకు ప్లస్‌గా మారాయి. సామాజిక సమీకరణాలు, ప్రజల నుంచి ఆదరణ, టీడీపీ అభ్యర్థిపై వ్యతిరేకత కలసి చిన హనిమిరెడ్డి గెలుపు ఖాయమని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

ఫ్యాను జోరు.. కార్యకర్తల్లో హుషారు

- గెలుపు బాటలో అభ్యర్థి పానెం చిన హనిమిరెడ్డి
- సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పాలనపై సానుకూలత
- సంక్షేమం, అభివృద్ధి పథకాలతో పేదల ఆర్థికాభివృద్ధి
- వైఎస్సార్ సీపీకి మద్దతు పలుకుతున్న అన్ని వర్గాలు
- టీడీపీ అభ్యర్థికి అసమ్మతి సెగ
- నేతలు, కార్యకర్తల్లో వ్యతిరేకత

సాక్షి ప్రతినిధి, బాపట్ల: వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఐదేళ్ల జనరంజక పాలన ఈ ఎన్నికల్లో అద్దంకి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయానికి దోహదపడనుంది. జగన్ పాలనలో అర్హులైన అన్ని వర్గాల పేదలకు సంక్షేమ పథకాలు అందాయి. వారు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ఉన్నత స్థాయికి చేరారు. ముఖ్యంగా మహిళలకు ఆర్థిక స్వావలంబన లభించింది. అటు సమాజంలోనూ గౌరవస్థానం పొందారు. దీంతో జనం ఈ ఎన్నికల్లో సామూహికంగా ఓట్లేసి తిరిగి వైఎస్. జగన్ మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకునేందుకు సిద్ధమయ్యారు. ఈ నేపథ్యంలో అధికార పార్టీ అభ్యర్థుల విజయం నల్లేరుపై నడక కాగలదన్నది పరిశీలకుల అంచనా.

టీడీపీ అభ్యర్థికి ప్రతికూలతలు



టీడీపీ అభ్యర్థిగా సిట్టింగ్ ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ పోటీలో ఉన్నారు. ఆర్థికంగా బలవంతుడైన ఆయన డబ్బు బలంతో నేతలు, ఓటర్లను కొనుగోలు చేసి గత ఎన్నికల్లో నెగ్గారు. తొలుత వైఎస్సార్‌సీపీలో ఉన్న ఆయన ఎమ్మెల్యేగా గెలిచి ఆ తర్వాత టీడీపీలో చేరి పార్టీని వంచించారన్న చెడ్డపేరు మూటగట్టుకున్నారు. దీంతో ప్రజల్లో వ్యతిరేకత పెరిగింది. టీడీపీ అధికారంలో ఉండగా తన గ్రానైట్ క్వారీల్లో అక్రమ మైనింగ్ చేశారు. దీంతో దాదాపు రూ. 290 కోట్ల మేర ప్రభుత్వం ఫైన్లు వేయగా కోర్టును ఆశ్రయించి స్టే తెచ్చుకున్నారు. అక్రమ మైనింగ్ కోసం బల్లికురవ మండలంలోని క్వారీల వద్ద పలు కాలనీల వాసుల్ని బలవంతంగా ఖాళీ చేయించినట్లు ఆరోపణలున్నాయి. తరచూ పార్టీలు ఫిరాయించడం ఆయనకు మరింతగా చెడ్డపేరు తెచ్చింది. గతంలో అండగా ఉన్న కొన్ని సామాజిక వర్గాలు ఇప్పుడు గొట్టిపాటిని వ్యతిరేకిస్తున్నాయి. స్థానికంగా ఉండకుండా ఆయన నాయకులు, కార్యకర్తలకు దూరంగా చిలుకలూరిపేటలో ఉంటారు. గొట్టిపాటి వ్యవహార శైలితో నాయకులు, కార్యకర్తలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. ఒక వర్గాన్నే ప్రోత్సహించడంతో మిగిలిన వర్గాలు ఆయనపై తీవ్ర వ్యతిరేకతలో ఉన్నారు. ఈ ఎన్నికల్లో టీడీపీలోని ఒకవర్గం ఆయనకు వ్యతిరేకంగా పనిచేయనుందన్న ప్రచారం సాగుతోంది. ఇవన్నీ అధికారపార్టీ అభ్యర్థి హనిమిరెడ్డికి కలిసి రానున్నాయి.

పానెం చిన హనిమిరెడ్డికి అనుకూలతలు



అధికార పార్టీ అభ్యర్థి పానెం చిన హనిమిరెడ్డి విజయానికి ఐదేళ్ల వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి జనరంజక పాలన దోహద పడనుంది. పైగా ఆయన కొత్త అభ్యర్థి కావడం అనుకూలించే అంశం. తక్కువ సమయంలో అటు నేతలు, ఇటు కార్యకర్తల్ని కలుపుకుంటూ అందరి మన్ననలు పొందగలిగారు. నిత్యం సామాజిక సేవా కార్యక్రమాల్ని నిర్వహించడం ఆయనకు మంచి పేరు తెచ్చిపెట్టింది. పేదల్ని ఆదుకుంటున్నారన్న పేరు గడించారు. గతంలో పోటీ చేసిన వారికంటే మెరుగైన అభ్యర్థి అని నిరూపించుకున్నారు. నియోజకవర్గంలో ఇప్పటికే పలుమార్లు కలియతిరిగారు. కార్యకర్తలతోపాటు ప్రజల్ని ఆప్యాయంగా పలకరించడంతోపాటు ఇబ్బందుల్లో ఉన్నవారిని ఆదుకుంటాడన్న పేరు గడించారు. ఇక వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి జనరంజక పాలన అధికార పార్టీకి మరింతగా కలిసి రానుంది. సంక్షేమం, అభివృద్ధి ఫలాలు అందుకున్న ఎస్సీలతో పాటు బీసీ, ఓసీ, మైనారిటీ తదితర వర్గాలు వైఎస్సార్‌సీపీ అభ్యర్థి పానెం చిన హనిమిరెడ్డికి మద్దతు పలుకుతున్నాయి. దీంతో ఈ ఎన్నికల్లో అద్దంకిలో ఆయన విజయం ఖాయం కానుంది.

టీడీపీ అభ్యర్థిపై తీవ్ర అసంతృప్తి



అద్దంకి నియోజకవర్గం నుంచి వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా పానెం చిన హనిమిరెడ్డి పోటీలో ఉండగా టీడీపీ అభ్యర్థిగా సిట్టింగ్ ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ బరిలో నిలిచారు. వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రజారంజక పాలన, హనిమిరెడ్డి తక్కువ సమయంలో నేతలు, కార్యకర్తలతోపాటు జనం ఆదరణ పొందడం పార్టీకి అనుకూలాంశాలు. ఎన్నికల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలు కూడా అధికార పార్టీకి మద్దతు పలుకుతున్నాయి. టీడీపీ అభ్యర్థిపై నేతలు, కార్యకర్తల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది. పైగా అందరినీ కలుపుకొని వెళ్లక పోవడం, వివిధ సామాజికవర్గాలు దూరం కావడం ప్రతికూలాంశాలుగా ఉన్నాయి.

బాబుకు చెప్పింది చేసే అలవాటు లేదు

జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, ఎంపీ ఆర్. కృష్ణయ్య



అద్దంకి: 'బాబుకు చెప్పింది చేసే అలవాటు లేదు.. ఆయన ఎప్పుడూ ప్రజల్ని ఎలా మోసం చేయాలనే ఆలోచిస్తుంటాడు.. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు ఎలా మేలు చేయాలని ఆలోచిస్తుంటా'డని రాజ్యసభ సభ్యుడు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య అన్నారు. స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. బాబు బీసీలకు ఏ మేలు చేయలేదని, వారి గురించి ఆలోచించలేదని విమర్శించారు. 14 ఏళ్లు సీఎంగా పనిచేసిన సమయంలో చేయని మేలు ఇప్పుడు ఆయన చేస్తానని చెప్పినా ఎవరూ నమ్మరని తెలిపారు. సీఎంగా వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి బాధ్యతలు చేపట్టిన తరువాత బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీలను అందలం ఎక్కించే విధంగా సంస్కరణలు చేశారని పేర్కొన్నారు. ఆయా సామాజికవర్గాలకు ప్రత్యేక కార్పొరేషన్లు ఏర్పాటు చేశారని, చట్టసభల్లో అవకాశం కల్పించారని గుర్తు చేశారు. దేశంలోనే ఎక్కడా అమలు చేయని సంక్షేమ పథకాలతో అభివృద్ధికి బాటలు వేశారని తెలిపారు. జగన్‌ను మరో సారి సీఎంగా చేసుకుంటే అభివృద్ధి, సంక్షేమ పథకాల కొనసాగింపు జరుగుతుందన్నారు. బాబు సీఎం అయితే సంక్షేమ పథకాలు కొనసాగవని తెలిపారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే ఏపీకి మరలా సీఎం జగన్ కావాలని, అందుకోసం అద్దంకిలో హనిమిరెడ్డిని, ఎంపీగా సురేష్‌ను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కృష్ణయ్య కోరారు. సమావేశంలో రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘ జేఏసీ నాయకుడు అంగిరేకుల ఆదిశేషు, బీసీ నాయకుడు మురహరి యాదవ్, చెన్నుపల్లి శ్రీనివాసాచారి, స్థానిక నాయకుడు జువ్వి రాము పాల్గొన్నారు.



పర్చూరు వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి యడం బాలాజీ గురువారం మండలంలోని చింతగుంటపాలెం, వింజనంపాడు, మున్నంగివారిపాలెం, గన్నవరం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేశారు. ఆయా గ్రామాల్లో ప్రజలు సాదర స్వాగతం పలికారు. -యద్దనపూడి/మార్టూరు

ప్రచార పర్వం



చీరాలలో ఫ్యాన్ గాలికి ఎదురు లేదని వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి కరణం వెంకటేష్ పేర్కొన్నారు. మండల పరిధిలోని కొత్తపేటలో గురువారం ఎన్నికల ప్రచారం చేశారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. వడ్డి సంఘం ఆధ్వర్యంలో వెంకటేష్‌ను ఘనంగా సన్మానించారు. -వేటపాలెం



చంద్రబాబుకు ఓటేస్తే పథకాల అమలు హుళక్కేనని వేమూరు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వరికూటి అశోక్‌బాబు తెలిపారు. ఆయన గురువారం ఆలపాటినగరం, దోనేపూడి, మగ్గాలపాలెం, కోటిపల్లి, చినపులివర్రు, తాడిగిరిపాడు, రావికంపాడు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేశారు. - కొల్లూరు

జగన్‌ను మళ్లీ సీఎం చేయడమే బాధ్యత



నాగులపాలెం లూథరన్ చర్చిలో ప్రార్థనలు నిర్వహిస్తున్న ఎంపీ అభ్యర్థి సురేష్

ఎన్నికల ప్రచారంలో బాపట్ల ఎంపీ అభ్యర్థి నందిగం సురేష్

పర్చూరు (చినగంజాం): రాష్ట్రంలో పలు సంక్షేమ పథకాల్ని ప్రవేశపెట్టి సుపరిపాలన అందించిన జగన్‌మోహనరెడ్డిని తిరిగి ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన బాధ్యత ఓటర్లపై ఉందని బాపట్ల ఎంపీ అభ్యర్థి నందిగం సురేష్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన మండలంలోని నాగులపాలెంలో గురువారం పర్యటించారు. ముందుగా నాగులపాలెం లూథరన్ చర్చిలో ప్రార్థనలు చేశారు. గ్రామంలో అంబేడ్కర్ నగర్, నెహ్రూ కాలనీ, నాగులపాలెం ఎస్సీ కాలనీలో ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి బాపట్ల పార్లమెంటుకు తనను, పర్చూరు ఎమ్మెల్యే అభ్యర్థి యడం బాలాజీని గెలిపించాలని ప్రజల్ని అభ్యర్థించారు. కార్యక్రమంలో బాపట్ల జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు కాటుకూరి బాబూరావు, రాష్ట్ర విద్యార్థి విభాగం అధ్యక్షుడు రవికుమార్, నూతలపాటి బలరాం, కోట శ్రీనివాసరావు, సన్నీ, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మైలా చిన్ననాగేశ్వరరావు, పర్చూరు మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు కట్టా రత్నరాజు, కూరాకుల ఇస్సాక్, గేరా స్వరాజ్ కుమార్, మెరుగోలు బెంజిమన్, కొణిదెల చిన్న పాల్గొన్నారు.

స్ట్రాంగ్ రూంలకు పటిష్ట భద్రత కల్పించాలి

బాపట్ల: ఎన్నికల డిస్ట్రిబ్యూషన్, సెంటర్ స్ట్రాంగ్ రూంలను జిల్లా ఎన్నికల అధికారి పి.రంజిత్ బాషా, జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ కలిసి గురువారం పరిశీలించారు. బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌లు, కౌంటింగ్ కేంద్రాలు, బారికేడ్లు, సీసీ కెమెరాలు వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లను పరిశీలించారు. పటిష్ట భద్రత కల్పించాలని అధికారులకు జిల్లా ఎన్నికల అధికారి ఆదేశించారు. ఆయన వెంట జిల్లా సంయుక్త కలెక్టర్ సీహెచ్. శ్రీధర్, అన్ని నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు ఉన్నారు.



డిస్‌ప్లేను పరిశీలిస్తున్న కలెక్టర్ ,ఎస్పీ

అభివృద్ధికి కేరాఫ్ అద్దంకి

- వైఎస్సార్ సీపీ ప్రభుత్వ పాలనలో రూ. 300 కోట్లతో అభివృద్ధి
- ప్రధాన రహదారుల విస్తరణ
- సెంట్రల్ లైటింగ్‌తో శోభాయమానం

అద్దంకి: ప్రాచీన సాహిత్య కేంద్రంగా నియోజకవర్గానికి మంచి పేరు. తొలి తెలుగు శాసనం ఇక్కడే బయల్పడింది. అది పండరంగని అద్దంకి శాసనంగా ప్రఖ్యాతమైంది. తెలుగులో అత్యంత ప్రాచీనమైన పద్య శాసనం ఇదే. క్రీస్తు శకం 848లో పండరంగడు తను సాధించిన విజయాలను శాసనంలో తెలుగు పద్యరూపంలో చెక్కించారు. 2011కు ముందు అద్దంకి మేజరు పంచాయతీగా ఉండేది. 2011 తరువాత జనాభా పెరుగుదలతో నగర పంచాయతీగా అవతరించింది. అప్పట్లో పాలకుల నిర్లక్ష్యంతో అభివృద్ధికి నోచుకోలేదు. కనీసం తాగునీటి కష్టాలు కూడా తీర్చలేక పోయారు. ప్రారంభించిన పథకం కూడా పూర్తి చేయలేదు.

వైఎస్సార్ సీపీ ప్రభుత్వం రాకతో పెనుమార్పు

వైఎస్సార్ సీపీ ప్రభుత్వ రాకతో అద్దంకి మున్సిపాలిటీ రూపురేఖలు మారాయి. పట్టణంలో మున్సిపాలిటీని వైఎస్సార్ సీపీ కైవసం చేసుకోవడంతోనే అభివృద్ధికి పునాది పడింది. ఇప్పటికి రూ.300 కోట్ల మేర డీబీటీ, నాన్ డీబీటీ కాకుండా పలు అభివృద్ధి పనులు జరిగాయి. పాలక వర్గం నిత్య అభివృద్ధిపైనే దృష్టి సారించింది. తాగునీరు, రహదారులు, డ్రైనేజీలు, చప్టాల నిర్మాణంతో పాటు పిల్లల పార్కు, జిమ్ సెంటర్, సెంటర్ లైటింగ్, రహదారులు విస్తరణను మున్సిపల్ నిధులతో చేసి పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దారు.



సుందరంగా తీర్చిదిద్దిన బంగ్లా రోడ్డు

పట్టణంలో అభివృద్ధి ఇలా..

- వైఎస్సార్ సీపీ హయాంలో అద్దంకి పట్టణ అభివృద్ధికి రూ.300 కోట్లకు పైగా మంజూరయ్యాయి.
- పట్టణంలో నూతనంగా రూ. 26 కోట్లతో గొర్లమిట్ట, గరటయ్య కాలనీ సమీపంలో యూపీహెచ్‌సీలు నిర్మించారు.
- ప్రకాశం ప్రభుత్వ కళాశాలలో పిల్లలు ఆడుకోవడం కోసం పార్కు, పెద్దలు ఎక్సర్‌సైజులు చేసుకోవడం కోసం జిమ్ సెంటరు ఏర్పాటు చేశారు.
- రూ.85 కోట్లతో తాగునీటి పథకం రీ ఎస్టిమేట్‌తో పూర్తి కావచ్చింది. త్వరలో ఇంటింటికీ కుళాయి ఏర్పాటు చేయనున్నారు.



నిర్మాణంలో ఓవర్ హెడ్ ట్యాంకు

- బంగ్లా రోడ్‌ను విస్తరించారు. ఈ రోడ్డుతో పాటు, దర్శి–అద్దంకి రహదారిలో, అద్దంకి–నార్కెట్‌పల్లి రాష్ట్రీయ రహదారిలో సెంటరు లైటింగ్ డివైడర్ ఏర్పాటు చేసి మధ్యలో మొక్కలు పెంచారు. సీసీ రహదారులు సీసీ డ్రైనేజీలు నిర్మించారు.



క్లుప్తంగా

వడగాడ్పులతో అప్రమత్తంగా ఉండాలి

జిల్లా ఎన్నికల అధికారి పి.రంజిత్‌బాషా

బాపట్ల: పగటి ఉష్ణోగ్రతలు పెరిగి వడగాడ్పులతో ప్రాణ నష్టం వాటిల్లే ప్రమాదం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజిత్ బాషా గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వడదెబ్బ తగలకుండా ప్రజలు ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి అన్నారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 4 గంటల వరకు ఎండలో తిరగరాదు ఇంట్లోనే ఉండాలన్నారు. మండు వేసవిలో తీవ్ర ఉష్ణోగ్రత ఉంటే ఎక్కువగా బయట తిరగరాదన్నారు. బయటకు వెళ్లే సమయంలో గొడుగులు, తలకు టోపీ పెట్టుకోవాలి సూచించారు. ఉపాధి పనులు జరిగే ప్రాంతాలలో త్రాగునీటి సౌకర్యం, టెంట్ లు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించామని జిల్లా కలెక్టర్ తెలిపారు. అత్యవసర పరిస్థితుల కొరకు ప్రస్తుతం జిల్లాలో 70 వేల ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఉండగా మరో రెండు లక్షలు ప్యాకెట్లు సిద్ధం చేసుకో

ఎస్టీ కుటుంబంపై టీడీపీ మూకల దాడి

- కులం పేరుతో దూషించి దాడికి పాల్పడిన వైనం
- ఘటనపై కేసు నమోదు



నగరం: ఎస్టీలపై టీడీపీ నాయకులు కులం పేరుతో దూషించి, దౌర్జన్యానికి పాల్పడిన ఘటన నగరం ఎస్టీకాలనీలో చోటుచేసుకుంది. కాలనీకి చెందిన రావుల లాలు ఇంటికి గురువారం ఉదయం టీడీపీ నాయకులు వెళ్లి దౌర్జన్యం చేశారు. టీడీపీ నాయకులు ఉప్పాల చెన్న కేశవులు, ఉప్పాల శివరాం, జన్ను శ్రీనివాస రావులు లాలు ఇంటికి వెళ్లి గతంలో మేం మీకు ఇంటి పట్టాలు ఇచ్చామని, మీరు వైఎస్సార్‌సీపీ జెండా ఎందుకు కట్టారని, వైఎస్సార్ సీపీకి ఎందుకు ప్రచారం చేస్తున్నారని ప్రశ్నించారు. మీరు వైఎస్సార్ సీపీకి సపోర్ట్ చేస్తే సహించేది లేదని కులం పేరుతో దూషించి దాడి చేశారు. టీడీపీ నాయకుల ఆరాచకాన్ని లాలు కుమారుడు సెల్‌ఫోన్‌లో చిత్రీకరించడంతో వారు మరింత రెచ్చిపోయారు. సెల్‌ఫోన్ లాక్కుని వెళ్లిపోయారు. దీంతో ఎస్టీ కుటుంబాలు రక్షణ కల్పించాలని పోలీసులను వేడుకుంటున్నారు. లాలు కుటుంబ సభ్యులు టీడీపీ అరాచకాలపై స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎస్ఐ కోటేశ్వరావు టీడీపీ నాయకులను పిలిపించి లాలుకు సెల్‌ఫోన్ ఇప్పించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

చీరాలను అభివృద్ధి చేసింది కరణం కుటుంబమే

ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే కరణం



ఎమ్మెల్యే బలరాంకు మద్దతిస్తున్న చీరాల తాపీ వర్కర్స్ యూనియన్ ప్రతినిధులు



21వార్డు ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కరణం బలరాం

చీరాల: రాష్ట్రంలోని అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్న వైఎస్సార్ సీపీని మరోసారి రాష్ట్రంలో గెలిపించాలని.. అలానే నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామని, మరోసారి ప్రజలు ఆశీర్వదించి కరణం వెంకటేష్‌ను ఎమ్మెల్యేగా గెలిపించాలని ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి ఓటర్లను అభ్యర్థించారు. గురువారం పట్టణంలోని 21 వార్డులోని ప్రజలతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. అలాగే మున్సిపాలిటీలోని మార్కండేయ అపార్ట్‌మెంట్ సొసైటీ ప్రతినిధులు, ప్రజలతో సమావేశం నిర్వహించారు. అలానే తాపీ వర్కర్స్ యూనియన్ సభ్యులు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం వెంకటేష్‌కు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వార్డులోని ప్రతి ఒక్కరినీ, ప్రతీ వ్యాపార దుకాణాలను సందర్శించి గత ఐదేళ్లుగా సీఎం జగనన్న చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించడంతో పాటుగా చీరాల నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించిన కరణం కుటుంబానికి ప్రతి ఒక్కరు మద్దతిచ్చి ఫ్యాన్ గుర్తుపై ఓట్లేసి గెలిపించాలని ఓటర్లను అభ్యరించారు.

నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ జెండాను ఎగురవేసి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి బహుమతిగా ఇవ్వాలన్నారు. ఈనెల 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థిగా కరణం వెంకటేష్‌ను, బాపట్ల ఎంపీ అభ్యర్థిగా నందిగం సురేష్‌ను గెలిపించాలని వారు ఓటర్లను కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపీ చిమటా సాంబు, మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, పార్టీ పట్టణాధ్యక్షుడు బాబ్జి, గుంటూరు మాధవరావు, గోలి గంగాధర్, కళ్యాణం విజయ్‌ప్రకాష్, బ్రహ్మం, రేణుకేశ్వరరావు, బాలాజీ, రాజేంద్ర, అంజమ్మ, సుబ్బారావు, ప్రసాద్, నరేష్, ఖాదర్, నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

ప్రజలకు ఇచ్చిన మాటే మాకు శాసనం

- సంక్షేమపాలన మళ్లీ తెచ్చుకుందాం
- ఎన్నికల ప్రచారం అసెంబ్లీ అభ్యర్థి యడం బాలాజీ, ఎమ్మెల్సీ తూమాటి



చింతగుంటపాలెంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న యడం బాలాజీ

యద్దనపూడి/మార్టూరు: ప్రజలకు ఇచ్చిన మాటే శాసనంగా ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అమలుచేశారని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి యడం బాలాజీ అన్నారు. గురువారం మండలంలోని చింతగుంటపాలెం, వింజనంపాడు, మున్నంగివారిపాలెం, గన్నవరం గ్రామాల్లో బాలాజీ, ఎమ్మెల్సీ తూమాటి మాధవరావుతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ప్రతి ఇంటికీ తిరుగుతూ ఫ్యాన్‌గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఆయన మాట్లాడుతూ మేనిఫెస్టోలో 99 శాతం హామీలు అమలుచేసిన ఘనత జగనన్నకే దక్కిందన్నారు. రైతులు, మహిళలు, అవ్వాతాతలు, పేద విద్యార్థుల సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగించారని వివరించారు. టీడీపీ అధినేత చంద్రబాబు అండ్ కో ఎంతమందితో జతకట్టినా, ఎన్ని సూపర్ సిక్స్ హామీలు ప్రకటించినా అధికారంలోకి రావటం పగటికలేనని స్పష్టం చేశారు. సంక్షేమ ప్రదాత జగన్ మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కంది రమణారెడ్డి, ఈదర చలమారెడ్డి, పిడపర్తి కృష్ణారెడ్డి, దొడ్డా బ్రహ్మానందం, చిలుకూరి కృష్ణయ్య, తూబాటి బాలకృష్ణ, చెరుకూరి వేణు, ధూళిపాళ్ల వేణు, కంది వెంకటేశ్వరరెడ్డి, భవనం అంజిరెడ్డి, నాగిరెడ్డి, మనబోతు వీరారెడ్డి, నాగిరెడ్డి, సాంబిరెడ్డి, తాటిపర్తి కోటిరెడ్డి, మున్నంగి బసివిరెడ్డి, కల్లం మోహన్‌రెడ్డి, కూసం నాగిరెడ్డి, కొత్త శివారెడ్డి, తనుబొద్ది వీరారెడ్డి, మువ్వల రాంబాబు, గనిపిశెట్టి వెంకట్రావు, రమేష్‌బాబు, శ్రీనివాసరావు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. మార్టూరులో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో గ్రామాల ప్రజలు బ్రహ్మరథం పట్టారు. కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు మండలంలోని వివిధ హోదాలకు చెందిన ప్రజా ప్రతినిధులు పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఎన్ని ఆటంకాలు ఎదురైనా తిరిగేది ఫ్యానే

- మళ్లీ సీఎం అయ్యేది జగన్ మోహన్‌రెడ్డినే
- అద్దంకి అసెంబ్లీ అభ్యర్థి చిన హనిమిరెడ్డి
- బండివారిపాలెంలో ఎన్నికల ప్రచారం



బండివారిపాలెంలో ప్రచారంలో అభివాదం చేస్తున్న అసెంబ్లీ అభ్యర్థి హనిమిరెడ్డి

సంతమాగులూరు / మేదరమెట్ల (అద్దంకి రూరల్): ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా గెలిచేది వైఎస్సార్ సీపీనే.. మళ్లీ ముఖ్యమంత్రి అయ్యేది జగనన్నేనని అద్దంకి వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి పానెం చిన హనిమిరెడ్డి అన్నారు. గురువారం కొరిశపాడు మండలం దైవాలరావూరు, సంతమాగులూరు మండలంలోని బండివారిపాలెంలో హనిమిరెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి జగనన్నదేనన్నారు. పాలనను సచివాలయాలు, వలంటీర్ వ్యవస్థతో పాలనను ప్రజల వద్దకే తెచ్చారన్నారు. జగనన్నకు ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి భయానికి గురైన టీడీపీ నాయకులు ల్యాండ్ టైటిలింగ్ చట్టంపై లేనిపోని అపోహలు ప్రజలు కల్పిస్తున్నారు. ప్రజలను మోసగించేందుకు టీడీపీ సూపర్ సిక్స్ పథకాలు అంటూ మళ్లీ వస్తున్నారన్నారు. అలివికాని హామీలిచ్చారన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో అద్దంకి అసెంబ్లీ అభ్యర్థిగా తనను, పార్లమెంట్ అభ్యర్థి నందిగం సురేష్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల, గ్రామ వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

చీరాలలో ఫ్యాన్ గాలికి ఎదురు లేదు

- సంక్షేమ పథకాలతో ప్రతి ఒక్కరికీ లబ్ధి
- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్
- బ్రహ్మారథం పట్టిన ప్రజలు



మాట్లాడుతున్న అసెంబ్లీ అభ్యర్థి వెంకటేష్

వేటపాలెం: చీరాలలో ఫ్యాన్ గాలికి ఎదురు లేదు.. త్వరలో జరగనున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీదే విజయమని చీరాల వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి కరణం వెంకటేష్ పేర్కొన్నారు. గురువారం మండలం పరిధిలోని కొత్తపేట పంచాయతీలో వడ్డిసంఘం, యానాది సంఘం, రోశయ్య కాలనీ ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయాప్రాంతాల్లో ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్ ఐదేళ్ల పాలనలో సంక్షేమ పథకాలతో అందరూ సంతోషంగా ఉన్నారన్నారు. సీఎం జగన్‌ను ఎదుర్కొనే ధైర్యం లేక చంద్రబాబు నాయుడు, జనసేన, బీజేపీ పార్టీలతో పొత్తు పెట్టుకుని ముందుకు వస్తున్నారని చెప్పారు. వారి ఆశలు అడియాసలవుతాయని ఆయన ఎద్దేవా చేశారు. ప్రజలకు మంచి చేసిన పార్టీకి ప్రజల్లో ఆదరణ ఎప్పుడూ ఉంటుందన్నారు. 13న జరిగే ఎన్నికల్లో తననను ఎమ్మెల్యేగా, నందిగం సురేష్‌ను ఎంపీగా ఫ్యాన్ గుర్తుపై రెండు బటన్లు నొక్కి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ప్రచార కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బొడ్డు సుబ్బారావు, కార్పొరేషన్ చైర్మన్ బీరక సురేంద్ర, గవిని మురళి, జంగం మహేష్, డక్కుమల్ల రమేష్, డక్కుమల్ల బాబురావు, మారుబోయిన పాపారావు, ప్రత్తిపాటి దానయేలు, దేవరపల్లి సాల్మన్, దరబడి పీటర్‌పాల్, దేవరపల్లి బాబురావు, ఇండ్ల సాంసంగ్, కుంచాల రవి, మల్లెల పోలయ్య, వెంకటేశ్వర్లు, సురేష్, శ్రీను, దేవరపల్లి ఎత్త,గద్దె సుందర్, వరదల జాన్, ఇండ్ల శ్రావణ్, కోపూరు బాబురావు తొట్టెంపూడి శరత్, వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామ ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

చేనేతలకు జగనన్న హయాంలోనే ఎనలేని మేలు

ఎన్నికల ప్రచారంలో ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి



ఈపురుపాలెంలో ఓట్లు అభ్యర్థిస్తున్న గంజి చిరంజీవి, నాయకులు

చీరాల టౌన్: రాష్ట్రంలో చేనేతలక మేలు చేసిన ఏకైక సీఎం జగన్ మోహన్‌రెడ్డినే అని ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి పేర్కొన్నారు. గురువారం రాత్రి మండలంలోని ఈపురుపాలెం గ్రామ పంచాయతీలో చీరాల వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్‌కు మద్దతుగా గంజి చిరంజీవి, జిల్లా చేనేత విభాగం అధ్యక్షుడు అవ్వారు రవి, సీనియర్ నేత గోలి ఆనందరావు వైఎస్సార్ సీపీ కార్యకర్తలు, నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని రంగాలు అభివృద్ధిలో దూసుకెళ్లాలన్నా, సంక్షేమ పథకాలు అందరికీ అందించాలంటే మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్‌రెడ్డే సీఎం పీఠం అధిరోహించాలన్నారు. ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి, వెంకటేష్‌ల సారథ్యంలో చీరాలను సుందరీకరణ చేసి మోడల్‌గా తీర్చిదిద్ది ప్రజలకు మౌలిక వసతులు కల్పించి సుందరంగా నియోజకవర్గాన్ని తీర్చిదిద్దారన్నారు. చేనేతలకు ఎనలేని మేలు చేసి సంక్షోభం నుంచి సంక్షేమం వైపు పరుగులు పెట్టించిన పునరుజ్జీవం పోసిన ఘనత జగనన్నకే దక్కిందన్నారు. మగ్గం ఉన్న చేనేత కార్మికుడికి ఏడాదికి రూ.24 వేలు అందించి ఆర్థిక చేయూత కల్పించారన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన పలు సంక్షేమ పథకాల ద్వారా రాష్ట్రంలో ఎంతో మంది బడుగు, బలహీనవర్గాల ప్రజలు లబ్ధి పొందారన్నారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తూ అందరి మన్నలను పొందారన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అందరికి కొనసాగాలంటే మరోసారి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా, ఎమ్మెల్యేగా కరణం వెంకటేష్‌ను, ఎంపీగా నందిగం సురేష్‌ను గెలిపించుకుని ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ జెండాను చీరాలలో ఎగురవేయాలన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు వెంకటేశ్వర్లు, శంకర్, జి.వెంకటేశ్వర్లు, కుమార్‌బాబు, అధికసంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉల్లంఘన పరిస్థితులను గుర్తించండి

పరిశీలకులు పరిమళసింగ్ సూచన



మాట్లాడుతున్న ఎన్నికల పరిశీలకులు పరిమళ సింగ్, ఎన్నికల అధికారి పి.రంజిత్‌బాషా

బాపట్ల: పోలింగ్ సమయంలో కోడ్ ఉల్లంఘన పరిస్థితులు ముందుగా గుర్తించి సమాచారం ఇవ్వాలని ఎన్నికల సాధారణ పరిశీలకులు పరిమళసింగ్ తెలిపారు. సూక్ష్మ పరిశీలకుల రెండవ దశ శిక్షణ కార్యక్రమం గురువారం స్థానిక వ్యవసాయ కళాశాల ఆడిటోరియంలో జరిగింది. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు అధిక సంఖ్యలో ఉంటే తక్షణమే ఆర్వోలకు సాధారణ పరిశీలకులకు సమాచారం ఇవ్వాలని పరిమళ సింగ్ అన్నారు. పోలింగ్ కేంద్రాలలో గుర్తించిన అంశాలను ఎప్పటికప్పుడు సంబంధిత దస్త్రాలలో నమోదు చేయాలని సూచించారు. పోలింగ్ సమయంలో సూక్ష్మ పరిశీలకులు మరింత అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి పి.రంజిత్ బాషా చెప్పారు. 12వ తేదీన ఉదయం 9 గంటలకు మీకు కేటాయించిన నియోజకవర్గంలోని రిసెప్షన్ సెంటర్ కు చేరుకోవాలన్నారు. తదుపరి పోలింగ్ సిబ్బందితో కలిసి పోలింగ్ కేంద్రాలకు వెళ్లాలన్నారు. ఈ నెల 13వ తేదీన ఉదయం 7 నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరుగుతుందన్నారు. అదేరోజున ఉదయం 5:30 గంటలకు మాక్ పోలింగ్ చేసే ప్రక్రియను గమనించాలన్నారు. పి ఓ లు, పోలింగ్ సిబ్బంది విధులు సక్రమంగా నిర్వర్తిస్తున్నారా లేదా గుర్తించి మీ దస్త్రాలలో నమోదు చేయాలన్నారు. ఎన్నికల సాధారణ పరిశీలకుల ఆధ్వర్యంలో విధులు నిర్వహించాలన్నారు.

ముఖ్యంగా పోలింగ్ కేంద్రాలలో సూక్ష్మ పరిశీలకుల విధులు, పరిశీలించాల్సిన 18 అంశాలపై అవగాహన కల్పించారు. శిక్షణ కార్యక్రమంలో ఎన్నికల సాధారణ పరిశీలకులు ఖాజన్ సింగ్, నోడల్ ఆఫీసర్ పీవీ రమణ, ఎల్ డి ఎం శివకృష్ణ, బాపట్ల మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

సర్వే రిపోర్టులు తారుమారయ్యాయి

- అద్దంకిలో అసెంబ్లీ అభ్యర్థి పానెం చిన హనిమిరెడ్డి భారీ రోడ్ షో
- బ్రహ్మారథం పట్టిన ప్రజలు



రోడ్ షోలో మాట్లాడుతున్న చిన హనిమిరెడ్డి

అద్దంకి రూరల్: ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి తనను అభ్యర్థిగా ప్రకటించినప్పుడు మొదటి వారంలో హనిమిరెడ్డి పాతిక వేల మెజార్టీతో ఓడి పోతానన్నారనీ, కానీ ఇప్పుడు సర్వేలు మారిపోయాయని వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి పానెం చిన హనిమిరెడ్డి అన్నారు. గురువారం రాత్రి అద్దంకి పట్టణంలో భవాని సెంటర్ నుంచి రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా భవాని సెంటర్ నుంచి అశేష జనం మధ్య గవర్నమెంటు హాస్పిటల్ రోడ్ నుంచి గాంధీ బొమ్మ సెంటర్ నుంచి, మున్సిపల్ ఆఫీస్ వద్దకు వచ్చి ప్రసంగించారు. అద్దంకిలో గొట్టిపాటి రవికుమార్ నాలుగు సార్లు ఎమ్మెల్యేగా చూశారు, కాని కొత్త వాడినైన తనకు ఒక్కసారి అవకాశం కల్పించాలని కోరారు. ఒక్క రోజు అద్దంకిలో లేకపోతే ఎల్లో మీడియా తనపై దుష్ప్రచారం చేసిందని అది కూడా తనకు మంచి జరిగిందన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కూటమికి ఓటమి తప్పదు

వేమూరు వైఎస్సార్ సీపీ అభ్యర్థి వరికూటి అశోక్‌బాబు



ప్యాపర్రులో ఎన్నికల ప్రచారంలో వరికూటి అశోక్‌బాబు

ప్యాపర్రు(వేమూరు): ఎన్నికల్లో కూటమికి ఓటమి తప్పదని నియోజక వర్గం అభ్యర్థి వరికూటి అశోక్ బాబు అన్నారు. అమర్తలూరు మండలంలోని ప్యాపర్రు, బోడపాడు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం గురువారం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 35 ఏళ్లలో ఎవరూ చేయని అభివృద్ధి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేశారన్నారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగనన్ననే మళ్లీ ముఖ్యమంత్రి చేసుకోవాలన్నారు. టీడీపీ పాలనలో అభివృద్ధిని, వైఎస్సార్‌సీపీ అభివృద్ధిని పరిశీలించాలని ఆయన కోరారు. 2014 ఎన్నికల్లో సమయంలో చంద్రబాబు నాయుడు 600 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత విస్మరించారని విమర్శించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వేమ చంద్ర శ్రీనివాస రావు, ఎంపీటీసీ కూచిపూడి శ్రీనివాసరరావు, మండల పార్టీ అధ్యక్షులు యలవర్తి సురేష్, మాటా సురేష్, సాంబశివరావు, చందు కుమార్‌స్వామి, బోడపాడు గ్రామానికి చెందిన నాయకులు గేరా ప్రతాప్, దేవరపల్లి రవి, దేవర పల్లి మనోజ్, మోపర్తి ప్రకాశరరావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జనసేన నుంచి వైఎస్సార్ సీపీలోకి చేరికలు

భట్టిప్రోలు: ఓటమి భయంతో కూటమి నేత లు ఎన్ని కుయుక్తులు పన్నినా, దుష్ప్రచారాలు చేసిన వైఎస్సార్ సీపీ విజయాన్ని ఆపలేరని పార్టీ వేమూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి వరికూటి అశోక్‌బాబు అన్నారు. భట్టిప్రోలులో బుధవారం రాత్రి నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో భాగంగా జనసేనకు చెందిన సుమారు 100 మంది వైఎస్సార్ సీపీలో చేరారు. వీరికి అశోక్‌బాబు పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలోకి వచ్చిన వారికి ఆహ్వానం పలుకుతూ ఎన్నికల్లో పార్టీ విజయమే లక్ష్యంగా కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు. ఓటమి తప్పదని గ్రహించిన టీడీపీ, జనసేన కూటమి నాయకులు నిరాధార ఆరోపణలు, ఆచరణ సాధ్యం కాని హామీలతో ప్రజలను ఏ మార్చేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు.



వైఎస్సార్ సీపీలో చేరిన వారిని ఆహ్వానిస్తున్న వరికూటి అశోక్‌బాబు

చావలి(వేమూరు): ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కాపులకు ఇస్తున్న ప్రాధాన్యతను గుర్తించి జన సేన పార్టీ కార్యకర్తలు వైఎస్సార్ సీపీలో చేరడం జరిగిందని నియోజక వర్గం వైఎస్సార్ సీపీ అభ్యర్థి వరికూటి అశోక్‌బాబు తెలిపారు. వేమూరు మండలంలోని చావలి గ్రామానికి చెందిన జన సేన కార్యకర్తలు అమర్తలూరు మండలంలోని కూచిపూడి గ్రామంలోని వైఎస్సార్‌సీపీలో వరికూటి అశోక్ బాబు సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు.



వైఎస్సార్ సీపీలో చేరిన జన సేన కార్యకర్తలు

తైక్వాండోలో చీరాల క్రీడాకారుల ప్రతిభ

13 బంగారు పతకాలు, 5 వెండి పతకాలు కైవసం

చీరాల టౌన్: తైక్వాండో పోటీల్లో చీరాలకు చెందిన క్రీడాకారులు పతకాల పంట పండించారు. ఏడో జాతీయ తైక్వాండో చాంపియన్‌షిప్-2024 పోటీలు ఈనెల 4 నుంచి 6 వరకు గోవాలో యూత్ అండ్ స్పోర్ట్స్ డెవలప్‌మెంట్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో పోటీలు జరిగాయి. చీరాల తైక్వాండో క్లబ్ తరపున వివిధ కేటగిరిల్లో పాల్గొన్న క్రీడాకారుల్లో 13 మంది బంగారు పతకాలు, 5 మంది సిల్వర్ పతకాలు సాధించారని చీరాల తైక్వాండో కోచ్ సయ్యద్ సలావుద్దీన్ గురువారం తెలిపారు.

వేల్పూరు పోలింగ్ కేంద్రంలో ఎన్నికల ప్రత్యేకాధికారి



శావల్యాపురం: మండలంలోని వేల్పూరు గ్రామంలో సమస్యాత్మకమైన పోలింగ్ కేంద్రాలను పల్నాడు జిల్లా ఎన్నికల పోలీసు పరిశీలకులు, డీఐజీ డాక్టర్ అజిత్ సింగ్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ప్రశాంత వాతావరణంలో ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకునేలా క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకున్నామని చెప్పారు. గొడవలు, అల్లర్లకు తావులేకుండా ఇరు పార్టీల ప్రజాప్రతినిధులు సంయమనం పాటించాలన్నారు. ఎన్నికల నిబంధనలు పాటించని వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వినుకొండ రూరల్ సీఐ ఉప్పుటూరి సుధాకర్, ఎస్సై చల్లా సురేష్ ఉన్నారు.

ఓటరు కార్డుకు 31 ఏళ్లు



కొరిటపాడు/సత్తెనపల్లి: ఎన్నికల సమయంలోనే కాదు.. ఇతర అత్యవసరాలకు గుర్తింపు కోసం ఉపయోగపడే ఓటర్ కార్డు రూపకర్త ఎవరు..? ఎప్పుడు వచ్చిందో మీకు తెలుసా.? తెలియకపోతే కచ్చితంగా తెలుసుకుందాం రండి.. 1950 జనవరి 25న భారత ఎన్నికల కమిషన్ ఏర్పాటైనప్పటి నుంచి 1993 వరకు ఓటరు గుర్తింపు కార్డులనేవి లేనే లేవు. అయితే దొంగ ఓటర్లను నివారించి, ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలనే సదుద్దేశ్యంతో సరిగ్గా 31 ఏళ్ల క్రితం 1993లో అప్పటి కేంద్ర ఎన్నికల కమిషనర్ టీఎన్ శేషన్ వినూత్న సంస్కరణకు శ్రీకారం చుట్టారు. ఈ క్రమంలోనే పుట్టుకు వచ్చిన ఓటరు కార్డ్ ఓ వజ్రాయుధంలా మారింది. తొలి దశలో నలుపు తెలుపు రంగులో ఉన్న ఓటరు కార్డులను కేంద్ర ఎన్నికల కమిషన్ జారీ చేసింది. ప్రస్తుతం డిజిటల్ రూపంలో ముద్రించిన కార్డులు అందుబాటులోకి వచ్చాయి. నూతన ఓటరు ఫొటో గుర్తింపు కార్డులు భద్రతా ప్రమాణాలు కలిగి ఉన్నాయి. నకిలీ ఓటర్లు, దొంగ ఓట్లను నివారించేందుకు, ట్యాంపరింగ్ చేసేందుకు వీలులేని విధంగా దీనిపై మన దేశ చిత్ర పటంతో కూడిన హోలోగ్రామ్ ఏర్పాటు చేశారు. ఈ పీవీసీ కార్డులపై ఓటర్ల ఫొటోలు గతంలో కంటే మరింత స్పష్టంగా కనిపించేలా ముద్రించారు. దీంతోపాటు ఓటరు పూర్తి పేరు, చిరునామా తదితర వివరాలను ఇంగ్లిష్, తెలుగు భాషల్లో ముద్రించారు.

ఎన్నికల నియమావళి ఉల్లంఘన

బొల్లాపల్లి : సార్వత్రిక ఎన్నికల ప్రక్రియ తుది దశకు చేరుకున్నప్పటికీ కొంతమంది ప్రభుత్వ ఉద్యోగులు ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తూనే ఉన్నారు. రాజకీయ పార్టీల ప్రచారాల్లో పాల్గొంటూనే ఉన్నారు. మండలంలోని నాయుడుపాలెం గ్రామానికి చెందిన గ్రామ నౌకరు బందరపు బాబూరావు టీడీపీ ప్రచార కార్యక్రమంలో పాల్గొని, ఎన్నికల నియమావళిని ఉల్లంఘించారు. ఈ విషయంపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

నాయీ బ్రాహ్మణులకి సీఎం జగన్ న్యాయం



నరసరావుపేట: రాష్ట్రంలో గడిచిన ఐదేళ్లలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయీ బ్రాహ్మణులకు చేసిన మేలు అద్భుతమని ఏపీ నాయీ బ్రాహ్మణ యువసేన రాష్ట్ర అధ్యక్షుడు ఇంటూరి బాబ్జినంద అన్నారు. బుధవారం నాయీ బ్రాహ్మణులకు జరిగిన మేలును తెలియజేస్తూ ముద్రించిన కరపత్రాన్ని పట్టణంలోని పలు సెలూన్ షాపుల యజమానులకు పంపిణీ చేశారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ పార్లమెంటు, అసెంబ్లీ అభ్యర్థులుగా పోటీచేస్తున్న డాక్టర్ పి.అనిల్‌కుమార్‌యాదవ్, డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిని గెలిపించాలని కోరారు. పల్నాడు జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ, సాయి శివ విశ్వ పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన పోస్టల్ బ్యాలెట్

గుంటూరు వెస్ట్: జిల్లాలోని పార్లమెంట్ ఏడు నియోజకవర్గాలకు సంబంధించి గత నాలుగు రోజుల నుంచి జరుగుతున్న పోస్టల్ బ్యాలెట్ గురువారంతో ప్రశాంతంగా ముగిసింది. తాడికొండలో 148, మంగళగిరిలో 179, పొన్నూరులో 101, తెనాలి 193, ప్రత్తిపాడు 107, గుంటూరు పశ్చిమ 114, గుంటూరు తూర్పు 145 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు నమోదయ్యాయి.

మోసాలు, అబద్ధాల చంద్రబాబూ...

భూమిని లాగేసుకోవడమంటే ఇదే..

- టీడీపీ హయాంలో అమరావతిలో జరిగిందదే
- పేదల భూముల విస్తీర్ణం తగ్గించి పెద్దలకు కలిపేసి...
- ప్రభుత్వ ఆస్తులూ బాబు సామాజికవర్గీయుల వరం
- తుళ్లూరు మండలం నెక్కల్లుపై ఓ లుక్కేద్దామా...

గద్దలైనా, రాబందులైనా కళేబరాలను పీక్కుతింటాయి. జీవంతో ఉన్నవాటిని తినాలంటే కష్టపడి, వేటాడి చంపిన తరువాతే ఆరగిస్తాయి. కానీ, అమరావతి రాజధాని పేరిట జరిగిన భూ దందాను పరిశీలిస్తే గద్దలు, రాబందులు మేలైనవేమో అనిపిస్తుంది. ఎస్సీ, ఎస్టీ, బీసీలతో పాటు విభిన్న వర్గాలకు చెందిన సన్న, చిన్నకారు రైతులను బెదిరించి, అధికారుల సహకారంతో రికార్డులు మార్చేసి భూములను లాగేసుకున్నారు. బతికుండగానే వారిని మానసికంగా, ఆర్థికంగా చంపేశారు. ఇప్పటికీ పలువురు జీవచ్ఛవాలుగా ఉన్నారు. గుంటూరు జిల్లా తుళ్లూరు మండలం నెక్కల్లు గ్రామంలో జరిగిన భూదందా వ్యవహారాలను పరిశీలిస్తే ల్యాండ్ టైట్లింగ్ యాక్టు విషయంలో టీడీపీ, దాని అను'కుల' పచ్చమీడియా ఎందుకంత రాద్ధాంతం చేస్తుందో తేటతెల్లమవుతుంది.

సాక్షి, ప్రత్యేక ప్రతినిధి: చిన్న, సన్నకారు, పేద రైతుల భూములను లాగేసుకోవడం ఎలాగో తెలుసుకోవాలంటే గుంటూరు జిల్లా తుళ్లూరు మండలం నెక్కల్లు గ్రామాన్ని సందర్శించాలి. ప్రభుత్వ ఆస్తులను తమ ఆస్తులుగా రికార్డుల్లోకి ఎక్కించుకుని వాటినే ప్రభుత్వానికి ఇచ్చేసి లబ్ధి పొందడం ఎలాగో అవగాహనకు రావాలన్నా ఈ గ్రామాన్నే మోడల్‌గా ఎంచుకోవాలి. కానీ ఇలాంటి దుర్మార్గాలు చోటుచేసుకోవాలంటే చంద్రబాబునాయుడు అధికారంలో ఉండాలి. తిమ్మిని బమ్మిని చేయాలన్నా, నిజాన్ని అబద్ధంగా చెప్పాలన్నా, అబద్ధాన్ని నిజంగా నమ్మించాలన్నా పచ్చమీడియా తోడుగా బాబుకే సాధ్యం. తను, తన సామాజికవర్గం రియల్ వ్యాపారానికి, అడ్డదిడ్డంగా సొమ్ము చేసుకోవడానికి, నిస్సిగ్గుగా ప్రపంచ స్థాయి రాజధానిగా 'అమరావతి' ఎదుగుతుందంటూ తప్పుడు ప్రచారం సాగించిన ప్రాంతంలో ఎన్నెన్ని భూఅక్రమాలో, దుర్మార్గాలో.



నెక్కల్లు గ్రామ ముఖ ద్వారం

నెక్కల్లుపై ఓ లుక్కేయాల్సిందే...

- రాజధాని అమరావతి పేరిట జరిగిన భూసమీకరణ (ల్యాండ్ పూలింగ్)లో సర్వే సమయంలోనే అనేక మోసాలు చోటుచేసుకున్నాయి. ఆయా గ్రామాల్లోని స్థానిక నాయకులు, వారి ఎమ్మెల్యే మొదలు ఆనాటి ప్రభుత్వ పెద్దల వరకు ప్రభుత్వ, ప్రైవేటు, అసైన్డ్, దేవదాయ, వక్ఫ్ ఆస్తులతోపాటు వాగులు, వంకలు, కుంటలు, చెరువులు, చేద బావులు, రోడ్లు, చివరకు శ్మశాన స్థలాలను తమ పేరిట కలిపేసుకుని లబ్ధి పొందారు.
- పేదలకు చెందిన ఒక ఎకరంలో రెండు నుంచి 70 సెంట్ల వరకు సర్వేలో అక్రమంగా తగ్గించేసి బాబు సామాజిక వర్గానికి చెందిన స్థానిక నాయకులు కలిపేసుకున్నారు. వారికి అప్పటి సీఆర్‌డీఏ అధికారులు, టీడీపీ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్, అధిష్టానం పెద్దలు తోడయ్యారు. రాజధాని నిర్మాణానికి తుళ్లూరు, తాడేపల్లి, మంగళగిరి మండలాల్లోని 29 గ్రామాల్లో వేలాది ఎకరాల భూసమీకరణ చేపట్టిన సంగతి తెలిసిందే. ల్యాండ్ పూలింగ్‌కు భూమి ఇవ్వకపోతే అది అలాగే మిగిలిపోతుంది. ఎందుకూ పనికిరాదు. ఎలాగైనా ప్రభుత్వం లాగేసుకుంటుందని బెదిరించారు. సీఆర్‌డీఏ పర్యవేక్షణలో నెక్కల్లులో జరిగిన సర్వేల్లో మోసాలు కోకొల్లలు. ఇలాంటి పరిస్థితులే ఇతర గ్రామాల్లోనూ లెక్కకు మిక్కిలి జరిగాయి.
- బీసీ సామాజికవర్గానికి చెందిన గుమ్మా సదాశివరావుకు సర్వే నెంబరు 157బీలో 1.41 ఎకరాలు ఉండగా 1.32 ఎకరాలు మాత్రమే ఉందని తేల్చారు. అదే సర్వే నెంబరులో గుమ్మా కాటంరాజుకు 1.41 ఎకరాలు ఉండగా 97 సెంట్లు మాత్రమే ఉందని నిర్ధారించారు. వీరిద్దరికి 2.82 ఎకరాలలో 51 సెంట్లు లేనట్లు తేల్చేశారు.
- అలాగే మాడపాటి వీరరాఘవయ్యకు 14 సెంట్లు, తాటి పాండురంగారావుకు 26 సెంట్లకు కోతపడింది. గుమ్మా బుల్లిబాబు, ముప్పూరి వెంకటేశ్వరరావు, మాపూరి నరసింహారావు... ఇలా నెక్కల్లుకు చెందిన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు చెందిన దాదాపు 30కి పైగా కుటుంబాల వారికి భూ విస్తీర్ణంలో మోసం జరిగింది.

చెక్‌డ్యాం, కుంట, చెరువు, రోడ్డు... ఏదైనా ఆక్రమణే

- నెక్కల్లులోని స.నెం: 54లో నిర్మితమైన చెక్ డ్యాంకు చెందిన 1.24 ఎకరాలు పరులపాలైంది.
- స.నెం:159లోని కోమటిగుంట (చిన్నచెరువు)కు చెందిన 77 సెంట్లను పూలింగ్ కింద ఇచ్చి ప్లాట్లను పొందారు.
- స.నెం: 162లో కొండవాగు పరిధిలోని 93 సెంట్లను ఆక్రమించి భూ సమీకరణ కింద ఇచ్చేశారు.
- స.నెం: 105లో రోడ్డు (బొమ్మలరోడ్డు)ఉంది. 1.15 ఎకరాలను డి.కె.పట్టాగా పొంది పూలింగ్‌కు ఇచ్చేశారు.
- స.నెం: 88లో గ్రామ ఊరచెరువు ఉంది. ఇందులో 31.50 సెంట్లు చేజిక్కించుకుని పూలింగ్ కింద ఇచ్చి లబ్ధి పొందారు. ఇలాంటివి వెలుగులోకి రానివి ఉన్నాయని గ్రామస్తులు 'సాక్షి'కి వివరించారు.

టీడీపీ నేత రావెల గోపాలకృష్ణకు

అమరావతి రాజధాని ప్రకటనకు ముందు నెక్కల్లు గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు రావెల గోపాలకృష్ణకు ఉన్న వాస్తవ భూమికి, ఆ తరువాత ఆయన ల్యాండ్ పూలింగ్‌కు ఇచ్చిన భూ విస్తీర్ణానికి చాలా తేడా ఉండటాన్ని గ్రామస్తులు రికార్డులను తొలుత పరిశీలించి తెలుసుకున్నారు. బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, మైనార్టీలకు చెందిన భూముల వాస్తవ విస్తీర్ణం తగ్గి రావెలకు 3.11 ఎకరాలు ఒక ఖాతాలోనే పెరగడాన్ని గుర్తించారు. తమకు జరిగిన మోసాలను తుళ్లూరు తహసీల్దారు దృష్టికి తీసుకెళ్లడంతో పోలీస్ కేసు కూడా రావెలపై నమోదైంది. ఈయనకు అప్పటి తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ సహకారం మెండుగా ఉంది. రావెలతోపాటు ఆయన బంధువులకు, సామాజికవర్గానికి చెందిన వారికి సైతం పేదల భూమి దక్కేలా అధికారులు వ్యవహరించారు. వివిధ సర్వే నెంబర్లలోని 4.59 ఎకరాలను పేదలకు తగ్గించేసి రామినేని మల్లేశ్వరి, రామినేని సుబ్బారావు, రామినేని మురళి, కాకా రాఘవయ్య, వై.వెంకటరావులకు రాసిచ్చేశారు.

- నెక్కల్లులో బీసీ వర్గానికి చెందిన 83 సంవత్సరాల గంగారపు రత్తమ్మ, 76 ఏళ్ల బడిగంచుల కొండమ్మ స్వయానా అక్కచెల్లెళ్లు. సర్వే నెంబరు 164డి లో ఒక్కొక్కరికి 1.10 ఎకరాలు చొప్పున ఇద్దరికి 2.20 ఎకరాలు ఉంది. సర్వే నెంబరు 163లో పదేసి సెంట్లు చొప్పున ఇరువురికి 20 సెంట్లు ఉంది. మొత్తం వెరసి 2.40 ఎకరాలలో 91 సెంట్లను సర్వే సమయంలో తగ్గించేశారు.
- గుమ్మా సీతారావమ్మ (80) కు స.నెం: 133లో ఎకరం ఉండగా 82 సెంట్లు, 160సిలో 56 సెంట్లకుగాను 50, 166లో రెండు సెంట్లు తగ్గించిన అధికారులు మొత్తంగా 26 సెంట్లు కోత వేశారు. భూ విస్తీర్ణం తగ్గిపోయిందనే మనోవేదనతో తన తల్లి గుండె ఆగి చనిపోయిందని గుమ్మా వెంకట్రావు వాపోయారు. బీసీ వర్గానికి చెందిన తమ మాటలు ఎవరి చెవికెక్కలేదని వాపోయారు.
- 80 ఏళ్ల పూజల శేషగిరిరావు కుమారుడు రామాంజనేయులుకు 127 సర్వే నెంబరులో ఎకరం పొలం ఉండగా 43 సెంట్లు మాత్రమే ఉందన్నారు. 160లో 1.10 ఎకరాలకు రెండు సెంట్లు తగ్గించేశారు. ఆయనకు 45 సెంట్లు లేదని స్పష్టంచేశారు. దీనిపై వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఏర్పడిన తరువాత తహసీల్దారు ద్వారా తుళ్లూరు పోలీస్‌స్టేషన్‌లో కేసు (80/2020) నమోదైంది.

గ్రామేతరులకు అసైన్డ్ భూములు

- నెక్కలు గ్రామ పరిధిలోని నిరుపేదలకు గతంలో ఇచ్చిన అసైన్డ్ భూములను స్థానిక టీడీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు కుమ్మక్కయి ఇతర మండలాల వారికి రాసిచ్చేసి పెద్దమొత్తాలను రాబట్టుకున్నారని బాధితులు సాక్షి ఎదుట వాపోయారు.
- నెక్కలు స.నెం:162లో 92 సెంట్లను కాజ గ్రామానికి చెందిన సాంబయ్యకు, అదే స.నెం :లో 93 సెంట్లను పొన్నెకల్లుకు చెందిన ఎం.బ్రహ్మంకు రాసిచ్చారు.
- కాజకు చెందిన ఎ.సాంబశివరావుకు స.నెం: 105లో 1.1 ఎకరం, ఎ.వెంకయ్యకు స.నెం :162లో 92 సెంట్లు, శ్రీనివాసరావుకు 54/2లో 75 సెంట్లు, 76 సెంట్లు, 159లో 77 సెంట్లు, 106లో వెంకటరమణకు ఎకరం, 159లో కె.రమణకుమారికి ఎకరం, 105లో 1.15 ఎకరాలు ఆర్.శ్రీనివాసరావుకు స్థానిక టీడీపీ నాయకులు, అధికారులు కలిసి ధారాదత్తం చేశారు.

రావెలతోపాటు అధికారిపై కేసు, అరెస్టు

తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ల్యాండ్ పూలింగ్‌లో జరిగిన అక్రమాలు వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత ఒక్కొక్కటిగా బయటకు రావడం ఆరంభమయ్యాయి. 'సాక్షి' సాక్ష్యాలతో వెలుగులోకి తెచ్చింది. పేదల ఫిర్యాదులతో కేసులు నమోదు చేసి విచారించడంతో అనేక దురాగతాలు వెలుగుచూశాయి. టీడీపీ నాయకుడు రావెల గోపాలకృష్ణకు, ఇతరులకు తప్పుడు రికార్డులు సృష్టించి సహకరించిన అప్పటి సీఆర్‌డీఏ నెక్కల్లు డిప్యూటీ కలెక్టర్ మాధురిని పోలీసులు అరెస్టు చేశారు. వేలాది చదరపు గజాల ప్లాట్లను కేటాయించడం, రూ.5.26 లక్షల కౌలు చెల్లించడాన్ని పోలీసులు గుర్తించడంతో ఆమెకు అప్పట్లో 14 రోజులు రిమాండ్‌ను జడ్జి విధించారు.

రేపల్లెకు మహర్దశ

- రూపురేఖలు మారిన రేపల్లె మున్సిపాలిటీ
- రెవెన్యూ డివిజన్‌గా స్థాయి పెంచిన ప్రభుత్వం
- రూ.22.5 కోట్లతో అభివృద్ధి పనులు
- రూ.112.14 కోట్లతో సంక్షేమ ఫలాలు




ఓల్డ్ టౌన్‌లో మిరిమిట్లు గొలిపే సెంట్రల్ లైటింగ్

రేపల్లె రూరల్: రేపల్లెలో అభివృద్ధి పరుగులు పెడుతోంది. సంక్షేమం, అభివృద్ధి ప్రధాన అజండాగా సాగుతున్న సీఎం వైఎస్ జగన్ పాలనలో స్థానిక మున్సిపాలిటీ దశదిశ పూర్తిగా మారిపోయింది. జిల్లాల విభజన నేపథ్యంలో బాపట్ల జిల్లా కేంద్రంగా ఏర్పడటంతో పాటు రేపల్లెను రెవెన్యూ డివిజన్‌గా ప్రభుత్వం మార్చింది. దీంతో పట్టణానికి మహర్దశ పట్టింది. గత ప్రభుత్వంలో నిరాదరణకు గురైన రేపల్లె తీర ప్రాంతం అభివృద్ధి చెందాలంటే రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ఎంపిక చేయాలని ఎంపీ మోపిదేవి వెంకటరమణ, రాష్ట్ర మంత్రి మేరుగ నాగార్జున సీఎం వైఎస్ జగన్ దృష్టికి తీసుకెళ్లారు. అడిగిందే తడవుగా రేపల్లె, వేమూరు నియోజకవర్గాల్లోని 9 మండలాలను కలిపి రేపల్లె రెవిన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో రెవెన్యూ డివిజన్ కార్యాలయం, డివిజన్ స్థాయికి సంబంధించిన పలు ప్రభుత్వ కార్యాలయాలు వచ్చాయి. దీంతో వివిధ మండలాల నుంచి ప్రజలు నిత్యం రేపల్లె పట్టణానికి విచ్చేస్తుండటంతో ప్రభుత్వం రేపల్లె పట్టణాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు శ్రీకారం చుట్టింది. దీంతో పట్టణంలో పేరుకుపోయిన సుదీర్ఘ సమస్యలకు పరిష్కారం లభించడంతో పాటు.. పలు అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం వచ్చిన నాటి నుంచి రూ.9.8 కోట్లతో పట్టణంలోని వివిధ వార్డుల్లో రహదారులు, సీసీ డ్రెయిన్‌లు నిర్మాణాలు పూర్తి చేశారు. నవరత్నాలు సంక్షేమ పథకాల ద్వారా అవినీతికి తావివ్వకుండా వివిధ పథకాల ద్వారా పట్టణంలోని 21,640 మంది లబ్ధిదారులకు రూ.112.14కోట్లను నేరుగా వారి ఖాతాల్లో జమచేసి పేదల ప్రభుత్వంగా గుర్తింపు పొందింది.

ఇదిగో.. మార్పు



నిర్మాణంలో ఉన్న ఓల్డ్ టౌన్-అరవపల్లి రహదారి



తుది దశకు చేరుకున్న అంబేద్కర్ భవనం



ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపంలో నిర్మాణంలో ఉన్న ఇండోర్ స్టేడియం

అన్ని విధాల అభివృద్ధి



వైఎస్సార్ సీపీ పాలనలో రేపల్లె పట్టణం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతోంది. పట్టణాభివృద్ధిపై ఎంపీ మోపిదేవి వెంకట రమణారావు ప్రత్యేక దృష్టి సారించారు. ప్రధానంగా దళితుల చిరకాల స్వప్నమైన అంబేద్కర్ భవనం నిర్మాణం పూర్తిచేశారు. ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల శాశ్వత భవనం నిర్మించారు. ఇండోర్ స్టేడియం నిర్మాణం తలపెట్టడం ఆనంద దాయకం.

– గుజ్జర్లమూడి ప్రశాంత్‌కుమార్, న్యాయవాది రేపల్లె

ఎన్నడూ ఊహించ లేదు



కనీవిని ఎరుగని రీతిలో గతంలో ఎన్నడూ లేని విధంగా రేపల్లె పట్టణం అభివృద్ధి చెందింది. ఎవరూ ఊహించని విధంగా డివిజన్ కేంద్రం ఏర్పాటు చేసి, ఎన్నో ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న ఓల్డ్ టౌన్ మసీదు రోడ్డు, ఓల్డ్ టౌన్ అరవపల్లి రహదారులను విస్తరించి అభివృద్ధి చేశారు. దీంతో పాటుగా రైతు బజారు నిర్మాణంతో రైతులకు, వినియోగదారులకు ఎంతో ఉపయోగకరంగా మారింది.

– దాది శంకర్, 12వ వార్డు, రేపల్లె

ప్రధానంగా పట్టణంలో జరిగిన అభివృద్ధి పనులు..

- రేపల్లె పట్టణంలోని 28 వార్డుల్లో రూ.9.8 కోట్లతో రహదారులు, సీసీ డ్రెయిన్‌ల నిర్మాణాలు జరిగాయి.
- ఓల్డ్ టౌన్ నుంచి అంకమ్మ చెట్టు వరకు రూ.2.25 కోట్లతో 60 అడుగుల వెడల్పుతో 200ల మీటర్ల ప్రధాన రహదారి నిర్మాణం, సెంట్రల్ లైటింగ్, డ్రెయిన్‌ల నిర్మాణం పూర్తయ్యింది.
- ఓల్డ్ టౌన్ నుంచి అరవపల్లి వరకు 250 మీటర్ల మేర 60 అడుగుల వెడల్పు..రూ.2.70 కోట్ల వ్యయంతో రహదారి, సీసీ డ్రెయిన్‌ల నిర్మాణం 80 శాతానికి పైగా పూర్తయ్యాయి.
- పట్టణంలోని పండ్ల మార్కెట్‌లో రూ.1.10 కోట్ల వ్యయంతో చేపట్టిన రైతు బజారు నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి.
- ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్‌లో రూ.1.10 కోట్ల వ్యయంతో జరుగుతున్న అంబేద్కర్ భవన నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయి.
- ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్‌లో రూ.కోటి వ్యయంతో ఇండోర్ స్టేడియం పనులు జరుగుతున్నాయి.
- రూ.1.20 కోట్ల వ్యయంతో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల భవన నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయి.
- రూ.20 లక్షలతో అంబేద్కర్ పార్కు ఆధునికీకరణ పూర్తయ్యింది.
- పెనుమూడి రోడ్డులో రూ.40లక్షల వ్యయంతో రాణి సత్రం నిర్మాణాన్ని పూర్తిచేసి, వినియోగంలోకి తెచ్చారు.
- మార్కెట్ యార్డు ప్రాంగణంలో రూ.1.10కోట్ల వ్యయంతో వైఎస్సార్ అగ్రికల్చర్ ఆక్వా ల్యాబ్ వినియోగంలోకి వచ్చింది.
- పట్టణంలోని 18వ వార్డు అరుంధతీ నగర్‌కు ఆనుకుని ఉన్న 66 ఎకరాల్లో 3,009 మందికి నివేశన స్థలాలు పంపిణీ జరిగింది.



మార్కెట్ యార్డులో నూతనంగా నిర్మించిన వైఎస్సార్ అగ్రికల్చర్ ఆక్వా ల్యాబ్

డాక్టర్ అనిల్‌ని గెలిపిస్తే బీసీలు గెలిచినట్లే

- ప్రతి ఒక్క బీసీ వైఎస్సార్ సీపీకి మద్దతు పలకాలి
- విలేకరుల సమావేశంలో పలు బీసీ సంఘాల రాష్ట్ర నాయకులు



నరసరావుపేట: నరసరావుపేట పార్లమెంటు 72 ఏళ్ల చరిత్రలో తొలిసారిగా బీసీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న డాక్టర్ పి.అనిల్‌కుమార్ యాదవ్‌ను గెలిపిస్తే బీసీలు గెలిచినట్లేనని బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర కన్వీనర్ ఇంటూరి బాబ్జీ నందా పేర్కొన్నారు. స్థానిక పల్నాడు రోడ్డులోని పార్లమెంటు కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీల బంధు, అభినవ పూలేగా సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి బీసీలకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నారన్నారు. పార్లమెంటు పరిధిలోని 8 లక్షల బీసీలు అనిల్‌ను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఒక్కసారి బీసీ అభ్యర్థిని గెలిపించుకుంటే పార్లమెంటు స్థానం బీసీలకు కేటాయింబడుతుందని పేర్కొన్నారు. ఈ విజయం బీసీలది అవుతుందన్నారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘ యువజన అధ్యక్షుడు గూడూరి నాని ముదిరాజు మాట్లాడుతూ చంద్రబాబు పాలనలో 56 శాతం ఉన్న బీసీలను చెప్పు కింద రాయిలా చూశారని విమర్శించారు. ఎన్నికలకు వాడుకొని చెత్త బుట్టలో వేయటం ఆయన నైజమని ఆరోపించారు. బీసీ జడ్జీలుగా పనికిరారని లేఖ రాశారని, నాయీ బ్రాహ్మణులను, గొడలను తోలు తీస్తానని బెదిరించిన ఘటనలను గుర్తుచేశారు. సీఎం జగన్ తన మంత్రి వర్గంలో 11 మంది బీసీలకు స్థానం కల్పించారని, ఎమ్మెల్సీల్లో 19మందికి అవకాశం ఇచ్చారని చెప్పారు. రాష్ట్రంలో సీఎం జగన్ నిలబెట్టిన ప్రతి బీసీ అభ్యర్థి గెలిపించాలని కోరారు. వడ్డెర సంఘ రాష్ట్ర అధ్యక్షుడు దేవళ్ల వెంకట్ మాట్లాడుతూ 40 ఏళ్ల ఇండస్ట్రీ అని చెప్పుకునే బాబు ఏనాడూ వడ్డెరలను గుర్తించలేదన్నారు. సీఎం జగన్ వడ్డెర్లకు ఎమ్మెల్సీ పదవితో పాటు కార్పొరేషన్, మున్సిపల్ చైర్మన్ పదవులు ఇచ్చారని చెప్పారు. వడ్డెర్లు ఫ్యాను గుర్తుపై ఓటేసి వైఎస్సార్ సీపీకి మద్దతు పలకాలని కోరారు. తొపుడు బండ్ల సంఘ రాష్ట్ర కన్వీనర్ సాంబయ్య, నాయీ బ్రాహ్మణ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు సత్యం, నాయకులు ప్రసాదు, బాలాయాదవ్ పాల్గొన్నారు.

Published and Printed by V. Murali on behalf of Jagati Publications Limited, Published at Jagati Publications Limited, Survey No. 505/1, Vallur Village, Ongole Sub. Division, Prakasam District - 523272 and Printed at Jagati Publications Limited, Survey No. 505/1, Vallur Village, Ongole Sub. Division, Prakasam District - 523272. Editor: V. Murali, (Responsible for selection of News under the PRB Act) Phone Nos. (08592) - 278422, Fax : 08592-278266. RNI Regn No. APTEL/2008/23799.